జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
కామారెడ్డి
శనివారం 1 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## నేడు వివిధ మండలంలో ఎమ్మెల్యే పర్యటన



**రాజంపేట (కామారెడ్డి) జనవరి 31 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి శాసన సభ సభ్యులు కాటిపల్లి వెం కటరమణారెడ్డి పలు కార్యక్రమాలలో పాల్గొనబోతు న్నారు. ఆయన నేడు ప్రత్యే కంగా మూడు ప్రాంతా లలో నిర్వహించే మార్కం డేయ జయంతి కార్యక్ర మా లలో పాల్గొంటారు. కా ర్యక్రమాల వివరాలు: బిక్కనూర్ మండలం రామేశ్వర్ పల్లి గ్రామంలో నిర్వహించే మార్కండేయ జయంతి కార్యక్రమంలో పాల్గొంటారు. దోమకొండ పట్టణంలో పద్మశాలి సంఘం వారు జరుపుతున్న మార్కండేయ జయంతి కార్యక్రమంలో పాల్గొంటారు. పాల్వంచ మండలంలోని ఫరీద్ పెట్ గ్రామంలో పద్మశాలి సంఘం వారు నిర్వహించే మార్కండేయ జయంతిలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాల కవరేజి కోసం సంబంధిత మండలాల్లో

# ప్రజాగలం ప్రజాగాయకుడు

# గద్దర్ వర్ధంతి




- విప్లవ వీరుడు గద్దర్ వర్ధంతి
- అసలు పేరు గుమ్మడి విఠల్ రావు
- 25 ఏళ్లుగా వెన్నుపూసలో బుల్లెట్ ఆగని గద్దర్ గళం
- ప్రజా గాయకుడు గద్దర్




*రామారెడ్డి జనవరి 31 (ప్రజా జ్యోతి)*


ప్రజా నాయకుడు ప్రజాగళం ఆ పేరు చెప్తేనే రోమాలు నెక్కిపొడుస్తాయి. అలాంటి ముదుస్వభావి, కళాకారుడు, ప్రజా కవి, సమయస్ఫూర్తిని బట్టి అప్పటికప్పుడే ప్రజా సమస్యలపై గల మెత్తె విధంగా గొంతు ఎత్తి పాటలు తయారుచేసి పాటలు పాడే ప్రజా గాయకుడు ఆయనే గద్దర్ ప్రజల మన్ననలు పొందిన వీరుడు ధీరుడు శరీరంలో 25 ఏళ్లుగా తుపాకీ తూటా ఉంది. ఈ విషయం చాలా మందికి తెలియదు. తన వెన్నుపూసలో బుల్లెట్ ఉన్నా, ఆ నొప్పి వేధిస్తున్నా గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్ రావు తన పాటల ప్రస్థానాన్ని, పోరాటాన్ని కొనసాగించారు. ప్రజా సమస్యలపై తన పాటలతో అంకుశమై పోరాడారు. గద్దర్‌పై ఎందుకు హత్యాయత్నం జరిగింది..? సమాజాన్ని మేల్కొలిపేది పాట. అణచివేతకు గురైనప్పుడు బలహీన వర్గాలకు అండగా నిలబడేది పాట. ఆధిపత్యాన్ని

### ప్రహరీ గోడ కూల్చివేతపై

## చర్యలు తీసుకోవాలి



## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమైఖ్య ప్రతినిధులకు పాస్ మిషన్స్ అందజేత



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మ అర్పణ దినోత్సవం

- ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం



**రామారెడ్డి జనవరి 31 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్యవైశ్య కులవదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మ అర్పణ దినోత్సవం సందర్భంగా వైశ్య సంఘంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం చేసి మౌనం పాటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాజకీయం విభాగం ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు పడిగల శ్రీనివాస్, వైశ్య సంఘం అధ్యక్షులు చీకోటి మురళీధర్, గౌరవాధ్యక్షులు బచ్చు కరుణాకర్, కార్యదర్శి పాత రమేష్, కోశాధికారి కూకట్ల కేదార్, కొమ్ము శంకర్, అమెరి శెట్టి శంకర్, కొమ్ము రమేష్, కొమ్ము సత్యం, మాజీ ఉపసర్పంచ్ పోతునురి ప్రసాద్, కొమ్ము రాజేశ్వర్, పడిగల బాల్ చంద్రం, బచ్చు మధు, మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# వేసవి తాగునీటి సమస్య నివారణపై రాజంపేటలో సమావేశం



**రాజంపేట, జనవరి 31 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడిని నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అపర్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రఘురాం, ఏఇఈ రజిత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే గుర్తించి, సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులంతా సూచించారు. తదుపరి చర్యలు:? బావులు, చెరువులు, ఓడల రీచార్జింగ్‌పై ప్రత్యేక దృష్టి. రూరల్ వాటర్ సప్లై విభాగంతో సమన్వయం. తాగునీటి అవసరానికి అనుగుణంగా తాత్కాలిక ట్యాంకర్ల ఏర్పాటు. ఈ సమావేశంలో అధికారులు, సిబ్బంది గ్రామాల్లో తాగునీటి సమస్యలను ముందుగానే అంచనా వేసి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానుకూల చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి

- బీబీపేట ఎస్సై సూచన




**రాజంపేట (బీబీపేట)జనవరి 31 (ప్రజా జ్యోతి)** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని బీబీపేట ఎస్సై ప్రభాకర్ అన్నారు. శుక్రవారం బీబీపేటలో జరిగిన హెల్మెట్ అవగాహన ర్యాలీ లో ఆయన పాల్గొని, ప్రజలకు హెల్మెట్ అవసరాన్ని వివరించారు. మహిళలు, పాఠశాల విద్యార్థులు, పోలీసులు కలిసి ఆత్మరక్షణ కోసం హెల్మెట్ ధరించండి %-% ప్రాణాలను కాపాడుకోండి అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, ఏఎస్సై, కానిస్టేబుళ్లు పాల్గొని, ప్రజలందరూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. అధికారుల సూచనలు: హెల్మెట్ ధరిస్తే తల గాయాలు, ప్రాణాపాయం నుంచి రక్షణ లభిస్తుంది. ట్రాఫిక్ రూల్స్ పాటించడం తప్పనిసరి, లేనిపక్షంలో పనిష్మెంట్ అమలు చేయబడుతుంది. యువత, విద్యార్థులు సురక్షితంగా ప్రయాణించేందుకు ఈ అలవాటు తీసుకోవాలి. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, స్కూల్ విద్యార్థులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

-మండల ప్రత్యేక అధికారి రత్నం



**నాగిరెడ్డిపేట్,జనవరి31(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి రత్నం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళికాబద్ధంగా మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న గ్రామాల్లో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీరు వృథా కాకుండా గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామీణ నీటిపారుదలశాఖ అధికారులు నీటి సమస్య ఉంటే పరిష్కరించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. సరిపడా మిషన భగీరథ నీరు సరఫరా అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్ చారీ,గ్రామీణ నీటిపారుదలశాఖ ఏఈ రాజు, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమైఖ్య ప్రతినిధులకు పాస్ మిషన్స్ అందజేత



**రాజంపేట (కామారెడ్డి), జనవరి 31 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్త్రీ నిధి ఋణాల తిరిగి వసూళ్లను పారదర్శకంగా, సులభంగా నిర్వహించేందుకు పాస్ మిషన్స్ ఉపయోగించాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో, స్లం (ఏరియా లెవల్ ఫెడరేషన్) సమైఖ్య ప్రతినిధులకు పాస్ మిషన్స్ అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో తొలిసారిగా స్లం సమైఖ్య ప్రతినిధులకు పాస్ మిషన్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వీటి ద్వారా ఋణాలను సకాలంలో చెల్లించే అవకాశం ఉందన్నారు. సమైఖ్య ప్రతినిధులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, వందశాతం సకాలంలో చెల్లింపులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పథక సంచాలకులు శ్రీధర్ రెడ్డి, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ కిరణ్ కుమార్, సమైఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాకు అధిక నిధులు కేటాయించాలి


- సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్



**రాజంపేట (కామారెడ్డి) జనవరి 31 (ప్రజా జ్యోతి)** నేడు ప్రారంభమైన కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో వెనుకబడిన కామారెడ్డి జిల్లాను నిర్లక్ష్యం చేయకూడదని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాకు నిధులు కేటాయించాలని సిపిఎం డిమాండ్లు: ? రైల్వే విభాగంలో: మన్మాడ్ %-% సికింద్రాబాద్ మధ్య డబుల్ లైన్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి. కామారెడ్డి %-% బాన్సువాడ %-% జుక్కల్ మీదుగా కొత్త రైల్వే లైన్ మంజూరు చేయాలి. అశోక్ నగర్, పాత రాజంపేట రైల్వే గేట్ల వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు కేటాయించాలి. ? పన్నుల ఉపశమనం: ఇంకమ్ టాక్స్ మినహాయింపు పరిమితిని ?15 లక్షలకు పెంచాలి. హోమ్ లోన్ పై ఎగ్జాంప్షన్ ?5 లక్షల వరకు పెంచాలి. ? ఉద్యోగ అవకాశాలు: ఉప్పల్వాయి గోదాముల దగ్గర వ్యాగన్ వర్క్‌షాప్ మంజూరు చేసి నిధులు కేటాయించాలి. జిల్లాలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. సిపిఎం నేతల ఆరోపణలు:చివరి 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం కామారెడ్డి జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని చంద్రశేఖర్ ఆరోపించారు. అయినప్పటికీ, జిల్లా ప్రజలు పెద్ద మనసుతో బీజేపీకి ఒక ఎమ్మెల్యే సీటు గెలిపించి ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికైనా, కామారెడ్డి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు వెంకట్ గౌడ్, మోతి రామ్ నాయక్, కొత్త నరసింహులు, ముదాం అరుణ్ కుమార్, సురేష్ గొండా తదితరులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ కూల్చివేతపై చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి




**రాజంపేట (దోమకొండ) జనవరి 31 (ప్రజా జ్యోతి)** దోమకొండ మండల పరిధిలోని ముత్యంపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ ఉద్దేశపూర్వకంగా కూల్చివేయబడిందని గ్రామస్థులు ఆరోపించారు. గత నెల 29వ తేది రాత్రి, ముత్యంపేట మాజీ ఉపసర్పంచ్ శిరీష్ గౌడ్, అతని అనుచరులు ఓ భారీ వాహనంతో డీసీఎం గుద్దించడంతో ప్రహరీ గోడ పూర్తిగా ధ్వంసమైందని వారు తెలిపారు. ఈ ఘటనపై ముత్యంపేట గ్రామ ప్రజలు శుక్రవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ను కలిసి, కామారెడ్డి ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కారకులపై కఠిన చర్యలు గ్రామస్థుల పిర్యాదు మేరకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి జిల్లా పోలీసు అధికారి ఎస్పీ కి ఫోన్ చేసి, ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్తుల విషయంలో కానీ, ప్రజల ఆస్తుల విషయంలో కానీ ఎవరైనా చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే, వారిపై కఠిన చర్యలు తప్పవు. నియోజకవర్గంలో అటువంటి చర్యలను ఏమాత్రం సహించము అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ ఘటనపై గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రహరీ గోడ పునర్నిర్మాణం చేసి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను వారు కోరుతున్నారు.



# పిల్లల్లో పోషణలోపంపై గ్రామ సంఘం సభ్యులకు శిక్షణ..

**నాగిరెడ్డి పేట్,జనవరి31(ప్రజాజ్యోతి):** పిల్లల్లో పోషణలోపం తగ్గించడం,నివారించడంపై వివోఏ, గ్రామ సంఘం సభ్యులకు శనివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని ఐకెపి కార్యాలయంలో రామనారాయణ గౌడ్ మరియు శ్రీనివాస్ ఆద్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామాలలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోషణ లోపం పెరుగుతుందని దీనివల్ల వారి శారీరక పెరుగుదల మానసిక వికాసం బలహీనపడుతుందని తెలిపారు. పోషణ లోపాన్ని సాధారణ ఆరోగ్య, పోషకాహార పద్ధతులను అనుసరించి పరిష్కరించవచ్చని సూచించారు. ఎన్.ఐ.డి.పి.ఆర్,యు.ఎన్.ఐ.సి.ఈ.ఎఫ్,సెర్ఫ్ సంస్థలు కలిసి ఎస్.హెచ్.జి మహిళలు వారి కుటుంబాల కోసం ఒక ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని, వివో ఏ లకు పిల్లల్లో పోషణ లోపం తగ్గించడం, నివారించడం పై శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత ,కోశాదికారి మున్నెమ్మ సీసీలు దత్తు,నారాయణ,రమేష్,శ్రీనివాస్ రెడ్డి,వివో ఏలు,తదితరులు పాల్గొన్నారు.

## అమల్లోకి ఎన్నికల కోడ్

### -ఫ్లెక్సీలు, బ్యానర్ల తొలగింపు



**-రాజంపేట జనవరి 31 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు కూడా షెడ్యూల్ విడుదల కావడంతో, ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో రాజంపేట మండల కేంద్రంలోని రాజకీయ పార్టీలు తమ ఫ్లెక్సీలను తొలగించడంతో పాటు, రాజకీయ నాయకుల విగ్రహాలను, శిలాఫలకాలను గ్రామపంచాయతీ సిబ్బంది ముసుగులు వేశారు.

## నేడు వివిధ మండలంలో ఎమ్మెల్యే పర్యటన



**రాజంపేట (కామారెడ్డి) జనవరి 31 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి శాసన సభ సభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి పలు కార్యక్రమాలలో పాల్గొనబోతున్నారు. ఆయన నేడు ప్రత్యేకంగా మూడు ప్రాంతాలలో నిర్వహించే మార్కండేయ జయంతి కార్యక్రమాలలో పాల్గొంటారు. కార్యక్రమాల వివరాలు: బిక్కనూర్ మండలం రామేశ్వర్ పల్లి గ్రామంలో నిర్వహించే మార్కండేయ జయంతి కార్యక్రమంలో పాల్గొంటారు. దోమకొండ పట్టణంలో పద్మశాలి సంఘం వారు జరుపుతున్న మార్కండేయ జయంతి కార్యక్రమంలో పాల్గొంటారు. పాల్వంచ మండలంలోని ఫరీద్ పెట్ గ్రామంలో పద్మశాలి సంఘం వారు నిర్వహించే మార్కండేయ జయంతిలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాల కవరేజి కోసం సంబంధిత మండలాల్లో పాత్రికేయ మిత్రులు రావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి కోరారు.

## నంది విగ్రహానికి భూమి పూజ



**రామారెడ్డి జనవరి 31(ప్రజా జ్యోతి)**కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో శ్రీ అంబరీశ్వర స్వామి దేవాలయం రహదారి వద్ద తోరణం మరియు నంది విగ్రహానికి భూమి పూజ చేసిన రుస్తుం మౌనిక నవీన్ రావు దంపతులు, గత స్తంభం విగ్రహ దాత సంగెం రాజమణి రాములు నవగ్రహ భూమి పూజ విగ్రదాత మొదేగం రామ్ రెడ్డి విగ్రదాతలుగా ఉన్నారు. శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నంది విగ్రహం కు రుస్తుం మౌనిక నవీన్ రావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రుస్తుం మౌనిక నవీన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన దేవాలయంగా అంబరీశ్వర స్వామి ఆలయం నిర్మించబడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు భూంపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## త్రిలింగా రామేశ్వరాలయంలో పార్వతీ దేవికి ఓడి బియ్యం సమర్పణ

### -సమర్పించిన మెదక్ పట్టణానికి చెందిన వనిత శక్తి గ్రూపు మహిళలు



**నాగిరెడ్డి పేట్, జనవరి31(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డి పేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగ రామేశ్వరాలయంలో శుక్రవారం మెదక్ పట్టణానికి చెందిన సుమారు 30 మంది వనిత శక్తి గ్రూపు మహిళలు త్రిలింగ రామేశ్వర దేవాలయానికి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పార్వతీ దేవికి ఓడి బియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి ప్రాముఖ్యత కలిగిన దేవాలయం మెదక్ పట్టణానికి చాలా దగ్గరలో ఉండడం హర్షించదగిన విషయమని, ఇంతటి చరిత్ర కలిగిన దేవాలయాన్ని సందర్శించడం, వేల సంవత్సరాల నాటి మహిమాన్విత శివ లింగాన్ని దర్శించుకోవడం తమకు చాలా ఆనందంగా ఉందని వారు తెలిపారు.

## నేడు మార్కండేయ జయంతి

### పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో






**రామారెడ్డి జనవరి 31 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం సభ్యులుశనివారం శ్రీ మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. అని రామారెడ్డి పద్మశాలి సంఘ కార్యవర్గం నిర్ణయించారు. రామారెడ్డి పద్మశాలి సంఘం అధ్యక్షులు దోమల శ్రీధర్ మాట్లాడుతూ పద్మశాలి కార్యవర్గం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క నిర్వహణ సమయం ఉదయం. 5:00 గం లకు సుప్రభాతం ,ఉదయం. 8:30 గం లకు పద్మశాలి పతాకావిష్కరణ, తదుపరి 8:40 గం లకు పద్మశాలి ప్రార్థన గీతం, 9:00గం లకు శ్రీ మార్కండేయ రుద్రాభిషేకము 10:00 గం లకు తీర్థ ప్రసాదం భక్తులకు అందించుట , అనంతరం 10:30 గం మార్కండేయ శోభయాత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వంచడం జరుగుతుందని తెలిపారు.కావున ఈ మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలకు మహిళలు మంగళహారతులతో రావాలని,పద్మశాలి కులభందువులు అందరు కుటుంబ సమేతంగా పద్మశాలి యువజన సంఘం సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆరు నెలల జీత బకాయిలను వెంటనే చెల్లించండి

### - పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల వినతి



**రాజంపేట, జనవరి 31 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు తమ ఆరు నెలల జీత బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఇన్చార్జ్ ఎంపీడీవో రఘురాంకు వినతిపత్రం అందజేశారు. కంప్యూటర్ ఆపరేటర్లు మాట్లాడుతూ, ఆరు నెలలుగా జీతాలు రాకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నామని, కుటుంబ పోషణ కూడా కష్టమవుతోందని వాపోయారు. ఈ అంశాన్ని సంబంధిత అధికారులు తక్షణమే సీరియస్‌గా తీసుకొని, జీతాలు విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు చందు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి అధినేత మందకృష్ణ మాదిగకు వికలాంగుల మందిరం అభినందనలు



**రాజంపేట (కామారెడ్డి) జనవరి 31 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ అవార్డు రావడం వికలాంగులందరికీ గర్వకారణమని కామారెడ్డి జిల్లా వికలాంగుల మందిరం పేర్కొంది. వికలాంగుల హక్కుల కోసం ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించడం ఒక శుభపరిణామమని వారు తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డిలో వికలాంగుల మందిరం ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కోల బాలరాజు గౌడ్ మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ చేస్తున్న లక్ష డప్పుల వెయ్యి గొంతుల మహా సంగ్రామానికి" తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, నాయకులు లక్ష్మీ నరసవ్వ, రాజవ్వ, రాజనర్సు, నర్సింలు, రమేష్, సింగరేపల్లి, బాలరాజువ్వ, రమేష్, తదితరులు హాజరయ్యారు.

## పౌర హక్కులపై అవగాహన సదస్సు



**నాగిరెడ్డి పేట్,జనవరి31(ప్రజాజ్యోతి):** పౌర హక్కులకు భంగం కల్పిస్తే సమాచారాన్ని అందించాలని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అన్నారు. శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆత్మకూర్ గ్రామంలోని రైతువేదికలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పౌరహక్కులకు గ్రామంలో ఎక్కడైనా అంటరానితనం, దళితులను అవమానపరచడం, కులం పేరుతో ద్వేషించడం లాంటి సంఘటనలు చోటుచేసుకుంటే ఇబ్బందులు కల్పించినా వారి సమాచారాన్ని అందించాలని వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,పంచాయితీ కార్యదర్శి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహరాజ్-జగదాంబ దేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

### -మూడు రోజులపాటు కొనసాగనున్న ఈ ఉత్సవాలు



**నాగిరెడ్డిపేట్,జనవరి31(ప్రజాజ్యోతి)** నాగిరెడ్డిపేట్ మండలంలోని బెజగం చెరువు తండాలో శ్రీ జగదాంబ దేవి,శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ మందిరంలో విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పురుహితులు శివ కుమార్ శర్మ, పూజారి కిషన్ నాయక్ ఆధ్వర్యంలో నవగ్రహ పూజ,నవగ్రహ మండల, వాస్తు మండల, పుణ్యవచనం,గణపతి హెూమం నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు,అష్టోత్తర నామాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. తండాలోని గ్రామ ప్రజలు గిరిజన సంప్రదాయంలో దుస్తులు ధరించి మహిళలు నృత్యం చేస్తూ భక్తి గీతాలు ఆలపిస్తూ ఆలయ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగుతాయని ఆదివారం ఆలయానికి పౌర పీఠాధిపతి శ్రీ బాబుసింగ్ మహారాజ్ పాల్గొని జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ మూర్తి యంత్ర ప్రతిష్ట మహెూత్సవం జరుగునని వారు తెలిపారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదలు స్వీకరించాలని వారు తెలిపారు.

# సంతృప్తికి మార్గం



"ఎవరైతే మనఃప్రసన్నతను పొందుతారో... తక్షణం వారి దుఃఖాలన్నీ నశిస్తాయి. ప్రసన్నచిత్తుడైన యోగి బుద్ధి ఇతర విషయాలన్నిటి నుంచి వైదొలగి, పరమాత్మ పట్ల మాత్రమే పూర్తిగా స్థిరపడుతుంది" అని శ్రీకృష్ణుడు చెబుతున్నాడు. మన కోరికలన్నీ తీరిన తరువాత... మనం సంతుష్టి చెంది, సుఖాన్ని పొందుతామనీ, దుఃఖాన్ని దూరం చేసుకుంటామనీ భావిస్తూ ఉంటాం. కానీ మొదట సంతుష్టి చెందాలనీ, ఆ తరువాత మిగిలినవన్నీ వాటంతట అవే అనుసరిస్తాయనీ శ్రీకృష్ణుడు బోధిస్తున్నాడు. ఉదాహరణకు మనకు జ్వరం, శరీర అవయవాల్లో నొప్పులు తదితర లక్షణాలు ఉంటే... మనం ఆరోగ్యంగా లేమని నిర్ధారించుకుంటాం. ఈ లక్షణాల మూలాలకు చికిత్స చేయకుండా వాటిని అణచివెయ్యడం వల్ల ఆరోగ్యం కుదుటపడదు. పోషకాహారం, మంచి నిద్ర, వ్యాయామం లాంటివి మనకు మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. అదే విధంగా అసంతృప్తికి కారణమైన భయం, క్రోధం, ద్వేషం లాంటివి మనలో సంతృప్తి లేకపోవడాన్ని సూచిస్తాయి. వాటిని కృత్రిమంగా అణచివేయడం వల్ల మనకు సంతృప్తి లభించదు. క్రోధాన్ని, ద్వేషాన్ని అణచివేసి, సమాజంలో ఆమోదయోగ్యమైన ప్రవర్తనను ప్రదర్శించడానికి అనేక శీఘ్ర పరిష్కారాలు ఉన్నాయి. ప్రస్తుతకాలంలో కూడా అవి ఆచరణలో ఉన్నాయి. కానీ ఈ లక్షణాల్ని అణచివేస్తే... కొంతసేపటి తరువాత మరింత శక్తితో తిరిగి వస్తాయి. ఉదాహరణకు మన బాస్ మీద అణచిపెట్టుకున్న కోపం తరచుగా కింది ఉద్యోగులు లేదా కుటుంబ సభ్యుల మీద వ్యక్తమవుతుంది. ఈ ప్రపంచం తాలూకు ద్వంద్వ స్వభావం గురించి తెలుసుకోవడం, కర్మ ఫలం ఆశించకుండా కర్మను ఆచరించాలనే అవగాహన, త్రిగుణాలే మన కర్మలకు, ఆలోచనలకు భావాలకు అసలైన కర్తలనీ, మనం కేవలం సాక్షులం మాత్రమేననీ గుర్తించడం... ఇదీ సంతృప్తికి మార్గం.

# సైన్స్ టాలెంట్ టెస్ట్ విజేతలు

## - జాతీయ సైన్స్ దినోత్సవం




**రామారెడ్డి జనవరి 31 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రంలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఫోరమ్ ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ రామారెడ్డి మండల శాఖ నిర్వహించిన మండల స్థాయి ఆన్లైన్ సైన్స్ టాలెంట్ టెస్ట్ కార్యక్రమంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి ఎన్. ఆనందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యజీవితం లో సైన్స్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది కావున విద్యార్థులు సైన్సును ఆసక్తితో చదవాలని తెలియజేశారు. ఈ టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రథమ స్థానంలో ఎన్ .లాస్య రెడ్డి జడ్.పి. హెచ్.ఎస్, గిద్ద గ్రామం,వై.శశికిరణ్ రెడ్డి జెడ్పి హెచ్ఎస్ పోసానిపేట్, ద్వితీయ స్థానంలో జోష్ణ జడ్పీహెచ్ఎస్ అన్నారం గ్రామం,సాత్విక జడ్.పి. హెచ్.ఎస్ పోసానిపేట్,ఆశ్రమ పాఠశాలల నుండి ప్రథమ స్థానంలో బి. జయ్ కుమార్ టీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఎస్, ఉప్పల్వాయి గ్రామంద్వితీయ స్థానంలో వై. ప్రభాస్ టీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఎస్ ఉప్పల్వాయి గ్రామం,కు సంబంధించిన విద్యార్థులు గెలుపొందడం జరిగింది. గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులు ప్రధానం చేశారు. వీరు ఈనెల నాలుగవ తేదీన జరిగే జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## -మండల ప్రత్యేక అధికారి రాజారాం



**తాడ్వాయి జనవరి 31 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలం పరిషత్ కార్యాలయంలో గ్రామాలలో రాబోయే వేసవి కాలంలో నీటి సరఫరాపై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు గురించి పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి రాజారాం మాట్లాడుతూ.. వేసవికాలం వస్తున్న సందర్భంగా ప్రతి గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని, నీటి సరఫరా తక్కువ ఉన్న గ్రామాలను నీటి సమస్య లేకుండా ముందస్తుగా చర్య లు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలని, గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు నీళ్ల సమస్య తక్కువగా ఉన్న గ్రామాలను ముందస్తుగా పరిష్కరించే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారాం, ఎంపీడీవో సాజిద్ అలీ , మిషన్ భగీరథ డి ఈ , ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ, ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శులు ఆర్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాగలం ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి



**రామారెడ్డి జనవరి 31 (ప్రజా జ్యోతి)**
ప్రజా నాయకుడు ప్రజాగళం ఆ పేరు చెప్తేనే రోమాలు నెక్కి పొడుస్తాయి. అలాంటి ముదుస్వభావి, కళాకారుడు, ప్రజా కవి, సమయస్ఫూర్తిని బట్టి అప్పటికప్పుడే ప్రజా సమస్యలపై గల మెత్తె విధంగా గొంతు ఎత్తి పాటలు తయారుచేసి పాటలు పాడే ప్రజా గాయకుడు ఆయనే గద్దర్ ప్రజల మన్ననలు పొందిన వీరుడు ధీరుడు
శరీరంలో 25 ఏళ్లుగా తుపాకీ తూటా ఉంది. ఈ విషయం చాలా మందికి తెలియదు. తన వెన్నుపూసలో బుల్లెట్ ఉన్నా, ఆ నొప్పి వేధిస్తున్నా గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్ రావు తన పాటల ప్రస్థానాన్ని, పోరాటాన్ని కొనసాగించారు. ప్రజా సమస్యలపై తన పాటలతో అంకుశమై పోరాడారు. గద్దర్‌పై ఎందుకు హత్యాయత్నం జరిగింది..? సమాజాన్ని మేల్కొలిపేది పాట. అణచివేతకు గురైనప్పుడు బలహీన వర్గాలకు అండగా నిలబడేది పాట. ఆధిపత్యాన్ని అంకుశమై ప్రశ్నించేది పాట. అలాంటి పాటను జనంలోకి మరింత బలంగా తీసుకెళ్లిన ప్రముఖుడు గద్దర్. తన మాటనే పాటగా మలిచిన గొప్ప కళాకారుడు. పీడిత ప్రజల వేదనను చూడలేక కాలమే గద్దర్‌ను కన్నదని ఉద్యమకారులు చెబుతారు. పాటకు అంత శక్తి ఉంది. ప్రజల్లో చైతన్యం నింపింది. ప్రభుత్వాలను కదిలించింది. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం సాగించిన గద్దర్ ప్రజా నాయకుడు అయ్యారు.

**తొలి దశ తెలంగాణ ఉద్యమంలో..!**

1969 తన గొంతు వినిపించిన మలి దశ ఉద్యమాన్ని ఉరకలెత్తించినా గద్దర్‌కే చెల్లింది. తన పాటల ద్వారా ఎంతో మందిలో ఉత్తేజం కలిగించారు. ఉద్యమానికి ఊపిరి పోశారు. నిజామాబాద్, హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేసిన గద్దర్ చదువు పూర్తైన తర్వాత 1975 లో కెనరా బ్యాంకులో ఉద్యోగం చేశారు. ఆ తర్వాత ప్రజా సమస్యలపై గొంతెత్తారు. పీపుల్స్ వార్ ఉద్యమంలో తన గొంతు వినిపించారు. అనంతరం మావోయిస్టు ఉద్యమంలోనూ గొంతెత్తారు. 1987లో కారంచేడు దళితుల హత్యలపై అలుపెరుగని పోరాటం చేశారు.

ఎర్ర రుమాలు చుట్టి, కర్ర చేతబట్టి ఆడే ఆట, పాడే పాట కోసం జనం ఎంతసేపైనా ఎదురుచూసేవారు.

**జననాట్యమండలి ద్వారా కళాపోషణ...!**

జన నాట్యమండలి స్థాపకుల్లో గద్దర్ ఒకరు. అణచివేత, ఆధిపత్యం, ప్రజా సమస్యలపై గళమెత్తిన గద్దర్‌తో అనేక మంది కలిసి పనిచేశారు. ఈ క్రమంలో భువనగిరిలో బెల్లి లలితను దుండగులు దారుణంగా హత్య చేశారు. బూటకపు ఎన్‌కౌంటర్లను తీవ్రంగా వ్యతిరేకించారు గద్దర్. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేస్తూ నిరసనకు దిగారు. ఆ తర్వాత గద్దర్‌పై పలుమార్లు హత్యాయత్నాలు జరిగాయి.

**1997 ఏప్రిల్ 6న గుర్తుతెలియని వ్యక్తులు..!**

హైదరాబాద్‌లోని గద్దర్ నివాసంపై దాడి చేసి కాల్పులు జరిపారు. గద్దర్ శరీరంలోకి బుల్లెట్లు దూసుకెళ్లాయి అభిమానులందరిలో కలవరం, ప్రాణాలు దక్కవని ఆందోళన చెందారు. వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించి బుల్లెట్ ను శరీరం నుంచి తొలగించారు. కానీ ఒక్క బుల్లెట్ మాత్రం మిగిలిపోయింది. ఆ బుల్లెట్ ని తీస్తే గద్దర్ ప్రాణాలకి ప్రమాదం అని అలాగే వదిలేశారు. ఇలా గద్దర్ ప్రస్థానం మర్చిపోని ఘట్టంగా కళాకారులలో జీవం పోసుకుని బతుకుతుందని కళాకారులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ కళాకారులకు స్ఫూర్తి గద్దర్ ఆశయ సాధన జీవం పోసిన పురుడు వలె తన యాదిలో ప్రజా కళాకారులు గర్వంగా కొనియాడతారు.